# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 08
నవంబర్ 2024 , పేజీలు 07


## కుక్కల స్వైరవిహారం



● బెంబేలెత్తి పోతున్న మండల ప్రజలు ● అందోళన చెందుతున్న చిన్నారుల తల్లిదండ్రులు ● ఒంటరిగా పాఠశాలలకు వెళ్ళలేకపోతున్న పిల్లలు

**సిరికొండ నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

మండలంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది పంచాయతీల్లో వార్డుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు చిన్నారులపై కుక్కలు దాడి చేస్తున్నాయి కుక్కల స్వైర విహారం కుక్కల దాడులతో ప్రజలు బెంబేలు,,మండలంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది పంచాయతీల్లో వార్డుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు చిన్నారులపై కుక్కలు దాడి చేస్తున్నాయి విద్యార్థులను పాఠశాలకు పంపాలంటే తల్లితండ్రులు జంకుతున్నారు రాత్రి వేళ ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే ప్రాణాలరచేతిలో పెట్టుకుని వెళ్ళేలిసా వస్తోందని స్థానికులు వాపోతున్నారు ఒకప్పుడు గ్రామాల్లో కుక్కలను పట్టి చంపేసేవారు గతం కొంతకాలంగా జంతు సంరక్షణ చట్టం ఆదేశాలతో ఈ చర్యలకు బ్రేక్ పడింది సంతానం వృద్ధి కాకుండా గతంలో శాస్త్ర చికిత్సలు చేసేవారు ప్రస్తుతం అవేమీ చేయకపోవడంతో కుక్కలు విపరీతంగా పెరిగిపోయి ప్రజల్ని భయకంపితులిన చేస్తున్నాయి రాత్రి సమయంలో తమ పిల్లలు ట్యూషన్ కు వెళ్ళి ఇంటికి వచ్చే వరకు ఆందోళనగా ఉంటోందని తల్లితండ్రులు చెబుతున్నారు కొన్ని నెలలుగా సమస్య తీవ్రంగా ఉందని ఆయా గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు విన్నవించినా కనీసం పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి కుక్కల భయంతో ప్రజలు వాపోతున్నారు అధికారులు కుక్కలను పట్టించే విధంగా చూడాలని ప్రజలు అన్నారు.

## ప్రజల రక్షణ,భద్రత
## పోలీసుల భాద్యత




2 లో

## ప్రభుత్వ సమీకృత పథకాల
## అమలు సమర్థవంతంగా నిర్వహించాలి




◆ అభ్యర్థుల అవసరాలకు అనుగుణంగా సదరం శిబిరాలు నిర్వహించాలి
◆ రైతు సంక్షేమ కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ◆ జనాభా వారీగా విద్యుత్తు లేని కుటుంబాల వివరాలను నమోదు చేయాలి
◆ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సమీకృత పథకాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్‌లతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ, పరిరక్షణ కమిటీ త్రైమాసిక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ జాతీయ రహదారి 163లో భాగంగా ప్యాకేజీ 1లో 83 శాతంతో - 31.4 కిలోమీటర్లు, ప్యాకేజీ 2లో (పెద్దపల్లి) 9.8 కిలోమీటర్లు మొత్తం 164 ఎకరాల సేకరణ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.ఎన్.హెచ్-363లో 42 కిలోమీటర్లు మంచిర్యాల జిల్లాలో పూర్తి అయి మెయింటెనెన్స్ లో ఉన్నారని,ఎన్.హెచ్.- 63 లో భాగంగా 4వ దశలో 35 కిలోమీటర్ల కొరకు లక్సెట్టి పేట నుంచి మంచిర్యాల వరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇది గ్రీన్ ఫీల్డ్ హైవే అని తెలిపారు.బొక్కలగుట్ట నుండి మంచిర్యాల వరకు ఉన్న రోడ్డుని మార్చి లోపల పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలు, 100 పల్లె దవాఖానాలు, 1 మాతా శిశు ఆసుపత్రి, 1 ప్రభుత్వ ఆసుపత్రి , 1 డయాగ్నొస్టిక్ సెంటర్, 149 ఆరోగ్య ఉప కేంద్రాలు , 651 మంది ఆశ కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్నామని,జిల్లా ఆసుపత్రిలో ఏప్రిల్ నుండి 2 లక్షల 7 వేల 268 ల్యాబ్ టెస్టులు, 12 వేల 32 ఎక్స్రేలు, 13 వేల 689 అల్ట్రా సోనో గ్రామ్స్, 764 టిఫ స్కాన్లు చేయడం జరిగిందని, నేషనల్ హెల్త్ మిషన్ క్రింద సబ్ సెంటర్లు అలోకేషన్ కొరకు 11 కోట్లు అవసరం ఉందని తెలిపారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ & న్యూట్రీషియస్ శిబిరాలలో ఆశ కార్యకర్తల ద్వారా టి-హబ్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థుల అవసరాలకు అనుగుణంగా సదరం శిబిరాలు నిర్వహించాలని, ప్రతి దివ్యాంగత్వానికి నెలకు 4 శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, మానసిక వైకల్యం,శారీరక అనారోగ్యం, అంధ, అంగవైకల్యం గల వారికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లాలో 747 పాఠశాలలో ఉన్నాయని, ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలలో బియ్యం ప్రతి విద్యార్థికి ప్రతి రోజు 100 గ్రాముల ప్రాథమిక పాఠశాలకు, ...

మిగితా...2లో

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం లక్ష్మణచందా మండలం పీచర గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా గృహ జాబితా నమోదు ప్రక్రియ తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ అధికారి తమకు కేటాయించిన సర్వే విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమయానికి సర్వే నిర్వహించు ప్రదేశానికి చేరుకొని, నిర్ణిత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. గ్రామంలో గల ఎన్యుమారేషన్ బ్లాకు వివరాలు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరెటర్లు, తదితర వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరెటర్లు ఓపికగా సర్వే లక్ష్యాలను ప్రజలకు వివరించి, వారి



వివరాలు సరిగ్గా నమోదు చేసుకోవాలన్నారు. సర్వేలో భాగంగా చేపట్టే గృహ జాబితా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

మిగితా...2లో

# ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత



**మందమర్రి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

నేరాలను నియంత్రనకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సర్కిల్ సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం మండల మున్సిపాలిటి పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పట్టణ ఏఎస్ఐ నూనె శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అంతకుముందు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదన కలెక్టర్ (రెవిన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ధాన్యపు బస్తాలను తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి ఆధార్, బ్యాక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునన్నారు. అదనపు ప్యాడీ క్లీనింగ్ యంత్రాల కొరకు రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, త్వరలోనే మరికొన్ని ప్యాడి క్లీనింగ్ యంత్రాలు సమకూరుస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.



### పీచర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..

అనంతరం పీచర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. భోజనానికి నాణ్యమైన సరుకులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ షెడ్ ని పరిశీలించి, కూరగాయలు, ఆకుకూరలను పెంచాలన్నారు.

### పొట్టపల్లి గ్రామంలోని వ్యవసాయ గోదామును పరిశీలించిన కలెక్టర్..

అనంతరం పొట్టపల్లి గ్రామంలోని వ్యవసాయ గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. షిఫ్టులవారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తూ, గోదాంకు వచ్చిన ధాన్యపు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లను పరిశీలించి, ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమాలలో సిపిఓ జీవరత్నం, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, డీఎస్ఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ జానకి, ఎంపీడీఓ రాధ, ఎంపీఓ అమీర్ ఖాన్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సమీకృత పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించాలి

### - పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మొదటి పేజీ తరువాయి...**









150 గ్రాములు ప్రాథమికోన్నత పాఠశాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఫుడ్ టేస్ట్ రిజిస్టర్ ద్వారా ఆహారము తిని రుచి చూసి సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి నెల తనిఖీ నివేదిక సిద్ధం చేయాలని, వసతి గృహాలు, పాఠశాలల్లో ఆహార నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా జిల్లాలో 504 పాఠశాల లలో, త్రాగునీరు, మూత్రశాలలు, మేజర్ మైనర్ రిపేర్, గ్రామీణ ఉపాధి హామీ కింద కాంపౌండ్ వాల్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం 1 నుండి 10వ తరగతి విద్యార్థులకు 3, 04,300 పుస్తకాలు, వీటితో పాటు నోట్ బుక్స్, రెండు జతల యూనిఫాం ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమగ్ర శిక్ష ద్వారా బెల్లంపల్లి మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంనకు 2 కోట్ల 30 లక్షల రూపాయలతో, నెన్నెల మండల కేంద్రం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయమునకు అదనపు తరగతి గదులు, ల్యాబ్ నిర్మాణం కోసం మంజూరు అయి నిర్మాణ దశలో ఉన్నాయని,వచ్చే సంవత్సరం ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ వాళ్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.500 జనాభా ఉండి 50 శాతానికి ఎక్కువగా గిరిజన జనాభా ఉన్న గృహాలలో 200 గృహాలకు విద్యుదీకరణ ఇవ్వవలసి ఉందని, కొత్తగా 3 సబ్ స్టేషన్లు అవసరం ఉందని తెలుపగా గ్రౌండ్ లెవెల్ లో తరచుగా విద్యుత్ ఔట్రైజర్స్ జరుగుతున్నాయని, మండల వారీగా, జనాభా వారీగా విద్యుత్తు లేని కుటుంబాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు.6 అంగన్వాడీలు కేంద్రాలను అప్గ్రేడేషన్ కి ప్రతిపాదనలు పంపగా 2 పూర్తయ్యాయని, బెల్లంపల్లిలో పెయింటింగ్ వర్క్ నడుస్తుందని తెలిపారు. 150 మూత్రశాలలకు ప్రతిపాదనలు పంపగా అందులో 20 పూర్తి అయ్యాయని, 40 త్రాగునీరు కనెక్షన్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. బేటి బచావో - బేటి పడావో ద్వారా వచ్చిన నగదును అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు.జిల్లాలో 16 ఏజెన్సీల వారీగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు 32 వేల 9 ఉన్నాయని, జిల్లాలో 18 మండలాలకు గాను 423 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని, జాతీయ ఆహార భద్రత కార్డులు, అంత్యోదయ ఆహార భద్రత యూనిట్ల కింద 47 వేల 279 ఉన్నాయని, ఆహార భద్రత కార్లు 89 వేల 876 ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ఆహార భద్రత కార్డులు ఆహార భద్రత కార్డులు 1 లక్ష 13 వేల 682 ఉన్నాయని, అన్నపూర్ణ కార్డులు 159 ఉన్నాయని తెలిపారు.రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గత సీజన్లో 286 ఉండగా, ఈ సీజన్లో 326కి పెంచడం జరిగిందని, నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సిద్ధం చేసి, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వివిధ పద్ధతుల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎ రకం ధాన్యానికి కనీస మద్దతు ధర 2 వేల 30 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 1 లక్ష 20 వేల 466 జాబ్ కార్డులను జారీ చేయడం జరిగిందని, 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు 93 వేల 932 కూలీలకు పని కల్పించడం జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు కల్పించిన పని దినాలు 136 శాతంగా ఉందని, చెల్లించిన సగటు కూలీ వేతనం 212 రూపాయల కాగా 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య 1 వేయి 209 నమోదయిందని, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా కిరాణా, పికిల్ షాప్, ఆగ్రో రిలేటెడ్ షాప్స్, ఈవెంట్ మేనేజ్మెంట్, మీ-సేవ, క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ద్వారా 1 లక్ష 14 వేల 636 మంది మహిళలు ప్రతి నెల సమావేశాలు నిర్వహిస్తూ వరకట్నం, అంటరానితనం, బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా రెండు విడతలలో 2 వేల 216 రెండు పడక గదుల ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 1 వేయి 206 పూర్తి చేయడం జరిగిందని, 96 ఇల్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జామ్ లో దివ్యాంగుల మేలా

**నిర్మల్ ప్రతినిధి (సారంగాపూర్ ) నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ జామ్ గ్రామములో నిర్మల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాలమేరకు అర్హులైన 40 మంది దివ్యాంగులకు ప్రయాణములో 50% రాయితీ గల బస్ పాసులను అందచేశారు.ఈ బస్ పాస్ లు పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్,డీలక్స్ బస్సులలో ఆఫ్ టికెట్ పై ప్రయాణం చేయవచ్చని విలేజ్ బస్ ఆఫీసర్ టి. వి.రమణ,తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.కార్యక్రమములో నిర్మల్ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి,జామ్ వి.డి. సి.సభ్యులు మీ సేవ సందీప్ రవి కుమార్ దివ్యాంగులు పాల్గొన్నారు.

సేవాభావాన్ని చాటుకున్న

# సంస్కార్ పాఠశాల విద్యార్థులు

**భైంసా టౌన్,నవంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**



వికలాంగుల అభివృద్ధి కొరకు పాటుపడుతున్న సాక్ అనే సంస్థకు తమ వంతు చిరు సహాయంగా భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా డబ్బులను విరాళంగా సేకరించి సంస్థకు 6,0032 రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులకు చిరుప్రాయంలోనే సేవా భావం అలవడడం ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు సర్టిఫికెట్లు,మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సాక్ సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,పాఠశాల ఉపాధ్యాయులు మమత,శిరీష విద్యార్థులు ఉన్నారు.

# మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు

**శ్రీరాంపూర్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, జరుగుతున్న ప్రమాదాలన్నీ మానవ తప్పిదాల తోనే నని ఎన్ హెచ్ 63 లో గురువారం శ్రీరాంపూర్ పోలీసులు అధికారులతో కలిసి పటిష్టమైన ప్రణాళికలను రూపొందించినారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ సిఐ మాట్లాడుతూ, ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు



తీసుకోవాలన్నారు. అనంతరం బ్లాక్ స్పాట్లను సందర్శించి, ప్రమాదాలకు జరుగు కారణాలు, నివారణ మార్గాలు, అవసరమైనచోట స్పీడ్ బ్రేకర్స్, కెమెరాలు, రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు, డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీరాంపూర్, ఏ ఈ జగదీశ్వర్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం,నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం తమదని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.. గురువారం కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ వరిని క్వింటాలకు 2320 రూపాయలు, సాధారణ గ్రేడ్ వరి 2300 రూపాయల కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే పంటలను అమ్మాలని సూచించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్, జిల్లా అధ్యక్షులు తరి శంకర్, జొన్నల చంద్రశేఖర్,గోళ్ళ వెంకటేష్,ముస్కు రాజు,దుర్గం రాజేష్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాలలో ఉచిత చేప పిల్లల పంపిణీ

**తిర్యాని ,నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు చేయూతను అందిస్తుందని తిర్యాణి ఎంపీడీవో మల్లేష్ అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తిర్యాణి చెలిమెల వాగు ప్రాజెక్టులో చేపల పిల్లల్ని వదిలే కార్యక్రమాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లా మొత్తంగా ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.మండలంలోని



చెలిమేలవాగు ప్రాజెక్టులో 1.82 వేయిల చాప పిల్లలను వదలడం జరిగిందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 280 చెరువులలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. 19, చేప పిల్లల్ని విడుదల కార్యక్రమం చేపట్టడం జరిగిందని వీలైనంత త్వరగా జిల్లాలో పెద్ద మొత్తంలో చేపల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా జిల్లా అధ్యక్షులు మత్స్యశాఖ సిబ్బంది మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని సమాజానికిక్షమాపణ చెప్పాలి

**గుడిహత్నూర్, నవంబర్,7 మేజర్ సూర్య న్యూస్:**

నేత కాని సమాజానికి సమూలంగా నాశనం చేసేందుకు కుట్రపన్నిన చెన్నూరుఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నేతకానిసమాజానికి క్షమాపణను చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడుబండారిరవీందర్ నేత డిమాండ్ చేశారు నేతకిన్ని కులస్తులకు మాల ఉపకులంగామాల నేతకనిగా కులగననులో నమోదుచేసేలాచర్యలు తీసుకోవాలనిఎమ్మెల్యే గడ్డంవివేక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదించడానికి నిరసిస్తుమండల



కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం స్థానిక నేతకాని సంఘనాయకులతో కలిసి నేతకాని యువజన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జునుగురిమహేష్ నేత ఎమ్మెల్యే మాటలను నిరసన వ్యక్తం చేశారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ తమ పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు ఎమ్మెల్యే గెలిచే వరకు ఒక మాట గెలిచినాక మరో మాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు తెలంగాణలో 20 లక్షల జనాభా కలిగిన నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేట్ ఏర్పాటు చేస్తానని రాష్ట్ర రాజధాని హైదరాబాదులోల నేతకాని భవనానం ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట విస్మరించారన్నారు తమ అస్థిర త్యాగాన్ని దెబ్బ తీసే విధంగా వ్యవహరించడం సరికాదని ఇప్పటికైనా నేత కానియుల పట్ల చిన్నచూపు చూడటం మానకపోతే ఎక్కడ ఎక్కడకక్కడ రాష్ట్రవ్యాప్తంగా అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బోర్లకుంట సురేష్ జాడి శంకర్ బోర్లకుంట రవి, బోర్కార్ సంతోష్,పెరుగు తిరుపతి, బోర్కార్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు

- క్వింటాల్ కు రూ.7521 మద్దతు ధర
- కొనుగోలు కేంద్రాలను స్వాధినియోగం చేసుకోవాలి

**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ మండలం రేపల్లెవాడలోని శ్రీరామ జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం ఇద్దరు యువ పత్తి రైతులు ప్రసాద్,



రాములను ఎమ్మెల్యే వినోద్ శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉండి, చెత్తా చెదారం లేని నాణ్యత గల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోవద్దని తెలిపారు.పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారని చెప్పారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అటు వడ్లు ఇటు పత్తి కొనుగోల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమను నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమం

**కాసిపేట, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి రైతు వేదికలో గురువారం ఎన్యుమారేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల షెడ్యూల్ సర్వేలో భాగంగా విధులు కేటాయించబడిన పంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు, ఇతర శాఖల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మండల ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న,ఎంపీఒ సఫ్దర్ అలీ, ఏఒ ప్రభాకర్, ఏఎస్ఒ అమరేందర్ రెడ్డి, లక్ష్మయ్య,లక్ష్మీ నారాయణ, ఎన్యుమరేటర్లు తదిరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి కృషి

**ఉట్నూర్,07నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ లో గిరిజన క్రీడోత్సవాల ముగింపుసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు చాల బలంగా ఉంటారని వారు క్రీడల్లో జాతీయ స్థాయిలో పథకాలు సాధించి పేరు తీసుకుని రావాలన్నారు. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు.




కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బు గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 08 నవంబర్ 2024

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపులే బాలుర పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. తెలంగాణలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఇంటిని మరిపించేలా కొత్త డైట్ మరియు కాస్మెటిక్ ఛార్జీలు పెంచిన సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపులే బాలుర పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపిన




బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు,వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇక నుండి 'ప్రజా పాలన' లో నాణ్యమైన పౌష్టికాహారం అందనుంది. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని మరిపించేలా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు కొత్త డైట్‌ను సిద్ధం చేసింది.డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుంది. గత ప్రభుత్వం అరకొరగా పెంచి నిర్లక్ష్యం వహించింది.సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. యూనివర్సిటీల వీసీల నియామకంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే దిశగా నూతనంగా స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి కాంగ్రెస్ కొలువుల జాతరను కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో మృతి చెందిన ఆవులకు పరిహారం

### - దాడిలో మృతి చెందిన 24 గంటల లోపే పరిహారం అందజేత

**కాసిపేట,నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

పులి దాడిలో మృతి చెందిన ఆవులకు అటవీ శాఖ అధికారులు బాధిత రైతుకు పరిహారం అందజేశారు. అధికారులు మాట్లాడుతూ అటవీ శాఖ చరిత్రలోనే పెద్దపులి,చిరుత పులి దాడిలో మృతి చెందిన ఆవులకు 24 గంటలలోపే సాయాన్ని అందించినట్లు తెలిపారు. ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని గొందుగూడెంకు చెందిన రైతు కు చెందిన మూడు ఆవులు లక్షెట్టిపేట రేంజ్ లోని మేడారం సెక్షన్ పరిధిలో మేతకు వెళ్లగా మూడు ఆవులపై పెద్దపులి,చిరుతలు దాడి చేయగా,ఈ దాడిలో మూడు ఆవులు మృతి చెందగా.. ఈ విషయం తెలుసుకున్న లక్షెటిపేట ఎఫ్ఆర్ఓ సుభాష్ ,ముత్యంపల్లి సెక్షన్ డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, పశు వైద్యాధికారి తిరుపతి పంచనామా నిర్వహించి, వాటి విలువ రూ. 39 వేలు నిర్ధయించగా మంచిర్యాల ఎఫ్డిఓ సర్వేశ్వర్, డిఎఫ్ఓ, కవ్వాల్ ఎఫ్డిపిటి సూచన మేరకు బాధిత రైతు చిత్రు కి రూ.33000 రూపాయల పరిహార చెక్కు ను అందజేశారు.ఎవరైనా రైతులు ఆవులు పులి దాడిలో మృతి చెందితే తమకు సమాచారం అందిస్తే సహాయం అందిస్తామని చెప్పారు. అటవీ ప్రాంతంలో చిరుత పులి, పులులకు హాని కలగకుండా చూడాలని కోరారు. వన్యప్రాణులను వేటాడానికి ప్రయత్నాలు చేయకూడదని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో మనుషులు ఎవరు కూడా వెళ్లొద్దని పులి కి సంబంధించిన సమాచారం తెలిస్తే సంబంధిత అటవీ అధికారులకి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ఎఫ్ఎస్ఓ అహ్మద్ అలీ, ఎఫ్బిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలి

### టి యు టి ఎఫ్ నాయకులు

**తిర్యాణి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ రాష్ట్ర విద్య మహాసభలను విజయవంతం చేయాలని టి యు టి ఎఫ్ గౌరవ అధ్యక్షులు గెడం జనార్దన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నక ప్రవీణ్ లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గురువారం రోజున తిర్యాణి మండలంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మొట్టమొదటిసారిగా సమైక్య సంఘాలను పక్కన పెట్టి టి



యు టి ఎఫ్ ముందుకు వచ్చిందని తెలియజేశారు. టి యు టి ఎఫ్ ఆవిర్భావం నుండి సమస్యల పరిష్కారం కోసమే కృషి చేస్తుందని పేర్కొన్నారు. టి యు టి ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో వస్తున్న అనేక మార్పుల గురించి అనేక రకాలైన మేధావులతో మాట్లాడి విద్య వ్యవస్థలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను అన్వేషించడం జరుగుతుందని ఈనెల 10, 11 తేదీలలో ఉమ్మడి ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర విద్య మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , జిల్లా కార్యదర్శి కొట్నాక ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షుడు భరత్ చంద్ర, కోశాధికారి దేవుషా, , రామారావు, పర్భత్ రావు, నైతం లచ్చు, సందీప్, రవి, నగేష్, రాకేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలుపై

# రైతులకు అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కొనుగోలుపై రైతులకు బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ మోతిల్ రైతులను ద్దేశించి మాట్లాడారు. ఈ వానకాలం దొడ్డు వడ్లు మరియు సన్న వడ్లు వేరువేరుగా కొంటామని, రైతులు పూర్తిగా పక్వానికి వచ్చిన చెలను మాత్రమే కోసి పూర్తిగా ఎండబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రానికి ధాన్యన్ని తేవాలని, తేమ శాంతం 15 లోపు ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నగ వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తుందని వారు తెలిపారు. దొడ్డు, సన్న రకాలను ఏఈఓ లు కచ్చితంగా గుర్తిచి, తేమశాతం, నాణ్యత ప్రమాణలు పరిశీలించి పెర్మిట్ స్లిప్పు రాయాలని జిల్లా వ్యవసాయం అధికారి కల్పన తెలిపారు. రైతులు తొందరపడి దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోకూడదని, ప్రభుత్వం క్వింటా దొడ్డువడ్లకు రూ.2300, సన్న వడ్లకు రూ.2820 చొప్పున చెల్లిస్తుందని, కావున రైతులు నాణ్యమైన పంటను మాత్రమే అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు జిల్లా సహకార అధికారి సంజీవ్ అన్నారు. బెల్లంపల్లి వ్యవసాయా సహాయ సంచాలకులు రాజ్ రారాయణ మాట్లాడుతూ రైతులు హార్వెస్టర్ ఆర్ పి య 20 పెట్టుకుంటే తాలు, తప్ప లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని, తద్వారా మిల్లులో కోతలకు ఆస్కారం తగ్గుతుందని తెలిపారు. సమయానికి లారీలు పంపాలని, తూకంలో మోసాలు జరగకుండా చూడాలని, హమాలీలకు, రైరులకు కొనుగోలు కేంద్రాలలో త్రాగు నీరు, టెంటు కచ్చితంగా ఏర్పాటు చెయ్యాలని, రైతులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న, బెల్లంపల్లి వ్యవసాయం అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, ఏటీఎం శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## పెద్దకర్మ కార్యక్రమంలో హాజరై శ్రద్ధాంజలి ఘటించిన

### అభ్యుదయ ఫౌండేషన్ యువజన సభ్యులు

**జైనూర్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ నియోజకవర్గం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన జాధవ్ శంకర్ నాయక్ గత 13 రోజుల క్రితం పరమావదించారు.గురువారం ఆయన పెద్దకర్మ కార్యానికి హాజరైన అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అభ్యుదయ సేవా సమితి ఫౌండేషన్ సామాజిక సేవలో భాగంగా రాథోడ్ యువరాజ్, జాధవ్



సుశీల్ అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్, దవనే విశ్వకాంత్, జాధవ్ మారుతీ, పవార్ ఉద్దల్, జాటోత్ దవిత్ కుమార్ ద్వారా ఈ పెద్దకర్మ ఆత్మ శాంతిపూజా కార్యానికి తమవంతు సామాజిక సేవలో చేయూతగా 6వేల రూపాయలు విలువగల అన్నదాన సరకులను వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.సమాజం ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని గుర్తు చేశారు. స్వర్గీయులు శంకర్ నాయక్ మనలో భౌతికంగా లేకపోయినా వారి మానవీయ భావాలు ఎల్లప్పుడూ ప్రజల్లో సజీవంగా ఉంటాయన్నారు. అభ్యుదయ ఫౌండేషన్ తరపున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యానిచ్చారు. భవిష్యత్తులో కూడా అభ్యుదయ ఫౌండేషన్ తమ కుటుంబానికి అండగా ఉంటుందని సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు.

## నేటి నుంచి బెల్లంపల్లిలో

## ఎస్జీఎఫ్ అండర్ 19 సాఫ్టు బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు

### - క్రీడా మైదానాన్ని పరిశీలించిన డీఐఈవో కటకం అంజయ్య.

**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

నేటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు బెల్లంపల్లి పట్టణంలోని బాలగంగాధర్ తిలక్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్ 19 సాఫ్ట్ బాల్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోటీలు నిర్వహిస్తున్న బాల గంగాధర్ తిలక్ క్రీడా మైదానాన్ని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కటకం అంజయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ బొంకూరి బాబురావు ను,ఆర్గనైజింగ్ కమిటీ ని ఆదేశించారు. ఈ సందర్భంగా డిఐఈవో మాట్లాడుతూ బెల్లంపల్లిలో రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలు నిర్వహించడం గొప్ప గర్వకారణం అన్నారు.ఈ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ కరీంనగర్, నల్గొండ ,రంగారెడ్డి నిజామాబాద్ ,వరంగల్ హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి దాదాపు 320 మంది క్రీడాకారులు హాజరు కావడమే కాకుండా బాలికలు 10, బాలురు 10 జట్లు పాల్గొంటారని ఆయన వివరించారు.ఈ పోటీలు శుక్రవారం సాయంత్రం ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్,బెల్లంపల్లి ఆర్డీఓ పి.హరికృష్ణ ,మున్సిపల్ ఛైర్పర్సన్ జక్కుల శ్వేతలను ఆహ్వానించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, ప్రిన్సిపల్ అవునూరి అంజయ్య, రామ్మోహన్, బండి రవి, ఎస్ కె రాజ్ మహ్మద్, ఎం డీ చాంద్ పాషా,హరి,సాయి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం 08 నవంబర్ 2024

## మాల నేతకానిగా మార్చాలని ఆలోచన విరమించుకోవాలి : సాయి ప్రసాద్ నేత

**జన్నారం, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :**





చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్యమంత్రికి మార్చాలని ఇచ్చిన ప్రతిపాదనను విరమించుకోవాలని లేకుంటే ఉద్యమించే అవసరం ఉంటుందని టీఎన్ఎం వీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతకాని జాతి ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలోకి వస్తున్నారని అలాంటి వారిని అణగదొక్కడానికి వివేక్ వెంకటస్వామి తమ కులంపై నిందలు వేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. నేతకాని కులాన్ని మాల నేతకానిగా మార్చాలని ప్రతిపాదించడాన్ని నేతకాని సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నేతకాని కులాన్ని అనగదొక్కే కుట్రలు చేస్తున్నారని చేస్తున్నారని వివేక్ తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు రాష్ట్ర జిల్లా నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్, జాడి వెంకట్, సునారికారి లక్ష్మణ్, రత్నం లక్ష్మణ్, దుర్గం వినోద్, బట్టి వసంత్,అల్లూరి వినోద్, దుర్గం అమృత్ రావు, తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, నవంబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టడం జరిగిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం వెడ్మ బొజ్జు పటేల్ మండలంలోని ఇంధన్ పల్లి, ధర్మారం గ్రామాలలో పర్యటించారు. ఇంధన్ పల్లిలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ధర్మారంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అదేవిధంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు, దండారి ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం విడుదల చేసిన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ధర్మారం గ్రామంలో 20 లక్షలతో ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తి చేయాలన్నారు. పథకం సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని, ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ ఎల్ఓసి పథకం ద్వారా రోగి ఆపరేషన్కు అయ్యే ఖర్చును వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా దేశానికి రైతే రాజు అని రైతు లేనిదే రాజ్యం లేదు అని రైతుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఆదివారం ఆరుగాలం దర్శించి పండించిన వరి ధాన్యాన్ని దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, మంచిర్యాల ఎ టి డబ్ల్యు ఓ పురుషోత్తం, జన్నారం ఎంపీ ఓ జలంధర్, వ్యవసాయాధికారి సంగీత, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు వింకన్నె లినేని



రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, సయ్యద్ ఫసియుల్లా దాముఖ కరుణాకర్, దుర్గం లక్ష్మీనారాయణ, కంప సుధీర్ కుమార్, ముత్యం సతీష్, ముత్యం రాజన్న, అజార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి...డాక్టర్ రాంబాబు

**నార్నూర్,నవంబర్:7 మేజర్ సూర్య న్యూస్:**

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి లో ఆశా కార్య కర్తల మరియు సిబ్బంది తో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు అనంతరం డాక్టర్ మాట్లాడుతూ చిన్నపిల్లలను తీసుకొని బయటకు వెళ్లేటప్పుడు కొన్ని జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి చలి బాగా ఎక్కువ ఉంటే పిల్లలను బయటకు తీసుకువెళ్లకపోవడమే మంచిది తప్పనిసరి పరిస్థితుల్లో తీసుక వెళ్లి వారికి ఫుల్ కవర్ వేసి తీసుకు వెళ్ళండి అలాగే సన్ స్క్రీన్ లిప్ బామ్ నిఆశప్లై చేయండి డైపర్, పాలు మందులను వెంట తీసుకొని వెళ్ళండి అలాగే అదనపు దుస్తులను కూడా తీసుకువెళ్తే మంచిది తలకు మాత్రం కచ్చితంగా టోపీ ధరించాలి చలి వల్ల పిల్లల్లోరెస్పిరేటరీ సమస్యలు వచ్చే అవకాశాలు



ఎక్కువ ఇన్ ఫ్లుయేనాజహైపోథెర్మియా డీహైడ్రేషన్ష న్ సమస్యలు పిల్లలకు ఎక్కువగా వస్తాయి జలుబు దగ్గు జ్వరం కూడా ఫ్రీక్వెంట్ గావస్తుంటాయి కాబట్టి పిల్లల విషయంలో వీలైనంత జాగ్రత్తగా ఉండాలి చలికాలంలో పిల్లలు ఎక్కువ ఫ్లూయిడ్స్ అందించాలి గోరువెచ్చని లేదా నార్మల్ నీటిని వారికి అందించాలి అలాగే ఫార్మల్ మిల్క్ లేదా బెస్ట్ ఫీడ్ ని రెగ్యులర్ గా ఇవ్వాలి చల్లని పదార్థాలు చల్లని ఆహారాలు అందించకపోవడమే మంచిది ఇప్పుడు వచ్చే చలికాలం తీసుకొనే జాగ్రత్త గురించి చెప్పారు. వృద్ధులు,చిన్న పిల్లలు ఆస్తమా ఉన్న రోగి ఉన్నవాళ్లు అందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు ఎప్పటికీ టోపీ షూటర్ కాళ్లకు బూట్లు వేసుకోవాలని వేడి ఉన్న రూమ్ కానీ ప్రదేశాలు ఉండాలి..ఎవరికి అయితే ఈ సమస్య ఉన్న వాళ్ళు చెలికాలంలో ఉదయం తొందరగా లేవ వద్దు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జవాన్ చరణ్ దాస్ సి హెచ్ ఓ లక్ష్మి, హెచ్ ఈ ఓ. రాథోడ్ తులసీదాస్, పి హెచ్ ఎన్ ఓ సుశీల. హెల్త్ సూపర్వైజర్, చౌహాన్ చరణ్ దాస్, సత్యవా, గణేష్ కుమారి, ఫార్మసిస్ట్ విలాస్,.హిమబిందు ప్రియాంక ఎం ఎల్ హెచ్ పి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కడెం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

**కడెం,నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

వార్షిక తనిఖీ లో భాగంగా గురువారం కడం పోలీస్ స్టేషన్ని నిర్మల్ డీఎస్పీ గంగ రెడ్డి సందర్శించారు,ఠాణాకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భరోసానివ్వాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు... మరియు పలు రికార్డులను పరిశీలించి,ఇటీవల నమోదైన కేసులు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.. పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ,పోలీస్ స్టేషన్ ఆవరణ,పోలీస్ స్టేషన్ నిర్వహణ బాగుందని ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డిని , మరియు సిబ్బందిని అభినందించి రికార్డులను పరిశీలించారు.. ప్రతిభ కనబర్చిన పలువురు సిబ్బందికి రివార్డ్ లు అందజేసి అభినందించాడు.. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ సైదా రావు, కడం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ,మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## లైవ్ సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపులు

### - సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి విక్రమ్


**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసి రిటైర్మెంట్ అయినా పెన్షన్ దారులు పెన్షన్ పొందేందుకు గాను ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీ ఎల్సీ )ని సమర్పించాల్సి ఉందని బెల్లంపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి ఆర్ విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ ఆఫీస్ లో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని 60 తపాలా కార్యాలయాలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కి సంబంధించి క్యాంపులు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షన్దారు లందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

## శ్రీరాంపూర్ జిఎంను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

**శ్రీరాంపూర్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఐ ఎన్ టి యు సి నాయకులు, ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అధ్యక్షతన గురువారం శ్రీరాంపూర్



ఏరియా జనరల్ మేనేజర్ సూర్యనారాయణ నీ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ లీడర్స్ కలవేణ శ్యామ్, గరిగే స్వామి, భీంరావు, తిరుపతి,రాజు, ఏరియా లీడర్స్ కొలిపాక సమ్మయ్య, నీలం సదయ్య, ఎల్పుల ప్రవీణ్, బొద్దు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై వెళ్తున్న అధికారికి సన్మానం

**శ్రీరాంపూర్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ గా పనిచేసి పదోన్నతి పై, రామగుండం 2 ఏరియాకు ఎస్ఓటుజిఎంగా వెళుతున్న రాముదుని, శ్రీరాంపూర్




ఏరియా జనరల్ మేనేజర్ ఎల్ వి సూర్యనారాయణ ఘనంగా శాలువాతో సన్మానించినారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ,గత 18 నెలలుగా గ్రూప్ ఏజెంట్ గా పనిచేసి, గ్రూప్ గనుల, వార్షిక లక్ష్యాన్ని, సాధించే దిశగా రాముడు కృషి చేశారని, ఇదే స్ఫూర్తితో రామగుండం 2 ఏరియా ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం శ్రీధర్‌రావు ,ఇందారం ఉపరితలగని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎకనామిక్స్ బోధించుటకు దరఖాస్తు ఆహ్వానం

**బోథ్, నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

బోద్ మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాల యందు ఖాళీగా ఉన్న పి.జి.టి. ఎకనామిక్స్ బోధించుట కొరకు గంటల ప్రాతిపదికన పని చేయుటకై అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యార్థులు ఎం.ఏ. ఎకనామిక్స్ తో పాటు బి.ఎడ్. పూర్తి చేసి ఉండాలని, అర్హులైన అభ్యర్థులు బయోడేటా ఫామ్ తో పాటు విద్యా అర్హతకు సంబంధించిన ధృవపత్రాలు పాఠశాలలో సమర్పించాలని, దరఖాస్తుల సమర్పణకు 11/11/2024 చివరి తేది అని తెలిపారు.

## మొబైల్, ఇంటర్నెట్ సేవలు విస్తరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు విస్తరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల సమావేశ



మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి బిఎస్ఎన్ఎల్, టీ-ఫైబర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, సివిల్ సప్లై అధికారులతో మొబైల్ ఇంటర్నెట్ సేవలు విస్తరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ అందించే అనేక రకాల సేవలు ఇంటర్నెట్ సౌకర్యంపై ఆధారపడి ఉన్నాయన్నారు. మొబైల్ ఇంటర్నెట్ సేవలు లేకపోవడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పేదలకు రేషన్ బియ్యం పంపిణీతో పాటు, పెన్షన్ల పంపిణీ లాంటి పథకాలు ఆలస్యమవుతున్నాయన్నారు. దీని నివారణ కోసం జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మొబైల్, ఇంటర్నెట్ సౌకర్యాలు విస్తరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. టవర్ ల ఏర్పాటు కోసం అటవీశాఖ అనుమతితో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ తీర్మానాలు, ఆర్వోఎఫ్ఆర్ అనుమతులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని తిర్యాని, బెజ్జూర్, దహెగాం, లింగాపూర్ మండలాల్లో కొన్ని టవర్ల నిర్మాణం పూర్తయిందని వాటికి వెంటనే కనెక్షన్లు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### - కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలు కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని కాగజ్



నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అంజయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలోకుటుంబసభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండాస్పష్టంగానమోదుచేయాలనితెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని,సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ల ప్రకారంఇండ్లనుసందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీతనమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు

**ఉట్నూర్,సూర్యమేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో జరుగుతున్న గిరిజన క్రీడోత్సవాలు గురువారం సాయంత్రం అట్టహాసంగా ముగిశాయి. ఈసందర్భంగా వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అధికారులు బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వహించిన క్రీడాకారుల మార్చ్ ఏంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ భోజ్జు పాటే ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూగుప్త అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా గ్రంథాలయంలో

## పాఠకులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా గ్రంథాలయంలో పాఠకుల కొరకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం



జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం గ్రంథాలయంలో పాఠకుల కొరకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. భవనానికి విద్యుత్, శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, గ్రంథాలయం పరిధిలోని అన్ని కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని, ఆర్. ఓ. ప్లాంట్ ద్వారా పాఠకులకు శుద్ధ జలాన్ని అందించాలని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రంథాలయంలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సంబంధం అయ్యే అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సదానందం, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఇంజనీర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో వ్యవసాయదారుల మరమ్మత్తులు

**ముధోల్:07నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు మం డల కేంద్రమైన ముధోల్ లోని వ్యవసా యదారులు తెగిపోయి రైతులు పంట చేన్లకు వెళ్లటానికి నాన ఇబ్బందులను గురవుతున్నారు.ధర్మబాద్ రోడ్డు నుం డి వెళ్లే బడా పహాడ్ దర్గా వ్యవసాయ రహదారికి గత 15 సంవత్సరా ల క్రి తం గ్రావెల్ వేస్తామని అధికారులు,



ప్రజాప్రతినిధులు భూమి పూజ చేయ డం జరిగింది.కానీ ఇప్పటివరకు వ్యవ సాయ దారికి ఎలాంటి మరమ్మత్తులు చేసిన పాపన పోలేదు. దీంతో యువ నాయకుడు గడ్డం సుభాష్ తన సొంత ఖర్చులతో జేసిబి సాయంతో మరమ్మ త్తులను చేసి రైతుల పంట పొలాలకు వెళ్లే రహదారికి మార్గం సుగమం చేశా డు.ఈ సందర్భంగా రైతులు, గ్రామస్తు లు సుభాష్ ను అభినందించారు.

## ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వారికి ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, బిఆర్టీయు అనుబంధ ఆశ యూనియన్ లీడర్లు తెలిపారు. గురువారం నస్పూర్ మున్సిపాలిటీలో జరిగిన సమావేశంలో బిఆర్టీయు, లీడర్లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న,ఇప్పటి వరకు ఆశ కార్యకర్తల సమస్యలపై ఎక్కడ ప్రస్తావించలేదని,గతంలో కూడా డిమాండ్స్ వెంటనే నెరవెర్చలన్నారు. ఈ నెల 4న జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయలకు అనుగుణంగా పోరాటం చేయాక తప్పదని తెలిపారు. ఆశా కార్యకర్తల హక్కుల సాధనకు ఉద్యమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్లు రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు వాణి, సెక్రటరీ సునిత, లీడర్లు లీల,శ్రీలత, సుజాత, స్వప్న, నస్పూర్ పిహెచ్సీ లీడర్లు చాట్ల సంధ్యరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.


### రైతులు కొనుగోలు కేంద్రాలలో

## ధాన్యాన్ని విక్రయించాలి.

### - బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్

**ముధోల్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

రైతుల తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు



కేంద్రాలలో విక్రయించి లబ్ధి పొందాలని బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ పేర్కొన్నారు. గురువారం ముధోల్ మండలంలోని రువ్వి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రంను, ముధోల్ పిఏసీఎస్ చైర్మన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశారన్నారు. రైతులు తమ పంట ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే వారికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని, రైతులు తమ పంట ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన అన్ని వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రువ్వి గ్రామ తాజా మాజి సర్పంచ్ లాలాబాయి గౌతమ్, బ్రాహ్మణగావ్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి,అష్ట సర్పంచ్ సుకన్యా రమేష్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాంనాథ్ నాయక్, నాయకులు రావుల శ్రీనివాస్, ముత్యం రెడ్డి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ...ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ్ కిరణ్కర్

**ముధోల్, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని



ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ్ కిరణ్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని మత్స్యకారులకు చేప పిల్లలను ఎంపీడీవో శివకుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలోని 69 చెరువుల్లో మత్స్యకారులకు 15 లక్షల 18 వేల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇంకా చెరువులు ఉంటే రెవెన్యూ అధికారుల నుండి ధ్రువీకరణ పత్రం తీసుకొని అందిస్తే వాళ్లకు సైతం వారం రోజుల్లో చేప పిల్లలను అందిస్తామన్నారు. ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలను మత్స్యకారులకు అందించి వారి ఆర్థిక అభ్యున్నతికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. మత్స్యకారులు ప్రభుత్వ పరంగా అందిన చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు ఫీల్డ్ మెన్ కె.రాజేందర్, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తు పత్రాలను వెంటవెంటనే పరిశీలించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 7, సూర్య మేజర్**

పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం







మందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పౌర సేవలకు గుర్తింపు పత్రాల జారీ లో ఆలస్యం చేయకూడదన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తు పత్రాలను వెంటవెంటనే పరిశీలించాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పౌర సేవల గుర్తింపు పత్రాల దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వివరాలను తహసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. మండలాలకు సంబంధించిన పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన కోర్టు కేసు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండేవిధంగా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అన్ని మండలాల పరిధిలో గల ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో భూముల సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఈడీఎం నదీమ్, అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక మార్కెట్ యార్డ్ పత్తి కోనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,07నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక మార్కెట్ యార్డ్ పత్తి కోనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ సీసీఐ కేంద్రంలో ముఖ్యంగా రైతులు వారి కుటుంబంలో రక్త సంబంధీకులు ఎవరైనా వచ్చి కొనుగోలు చేయవచ్చునని, ఉదాహరణ కు లిస్టులో భార్య పేరు ఉంటే భర్త వచ్చి కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందనీ, తల్లి పేరు మీద ఉంటే కుమారుడు కూడా వచ్చి కొనుగోలు చేసుకోవచ్చని , దీనితో పాటు కౌలు రైతులకు పహాని ఇవ్వడం జరుగుతుందనీ ,కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటివరకు సిసిఐ 1253 రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందనీ అన్నారు. రైతుల పత్తినీ ఆరబెట్టి కోనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని,జనవరి,ఫిబ్రవరి వరకు కూడా కొనుగోలు కేంద్రం ఉంటుందన్నారు. సిసిఐ గాని అగ్రికల్చర్ అధికారులు మార్కెట్ అధికారులు ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని ఏమైన సందేహాలు ఉంటే కోనుగోలు కేంద్రంలో ఫ్లెక్సీలో కంట్రోల్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ వారికి ఫోన్ చేసి మీ యొక్క సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం జిన్నింగ్‌మిల్‌ను ఆకస్మికంగా సందర్శించి పత్తికి సంబంధించిన యంత్రాలను పరిశీలించి జిన్నింగ్ మిల్ యజమాని బజరంగ్ లాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడి గజనన్, తదితరులు పాల్గొన్నారు.



## ఓటింగ్ శాతం పెంచడంలో కృషిచేసిన మీడియా ప్రతినిధులకు అవార్డులు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించడంలో మీడియా నిర్వహించిన పాత్ర గుర్తించి అవార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరం ఎన్నికలలో కోటింగ్ శాతాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ టెలివిజన్ మీడియా, ఎలక్ట్రానిక్ రేడియో మీడియా, ఆన్లైన్ (ఇంటర్నెట్) సోషల్ మీడియా ప్రతినిధులకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలోని సంస్థలు, ప్రతినిధులు తాము చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, శిబిరాల పూర్తి వివరాలతో నామినేషన్లు సమర్పించాలని, ఈనెల 25వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , 1లక్ష రూపాయల జరిమానా

**జైనూర్ నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండలం పగిడి గ్రామనికి చెందిన ఆత్రం అమృత రావు అను వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తున్నట్లు ఉన్న సమాచారం మేరకు తేది: 12.10.2021 న అప్పటి జైనుర్ ఎస్సై విష్ణు వర్ధన్ తనిఖీ చేయగా గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. జైనూర్ సీఐ హనూక్ అతనిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జగన్మోహన్రావు సాక్షులను విచారించగా నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడు కి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 1లక్ష రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్ , జైనూర్ సిఐ రమేష్, ఎస్సై రామకృష్ణ, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ మరియు కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు.

## మయూరి హెూటల్‌లో హెూటల్, రెస్టారెంట్, కిరాణా, మిఠాయిల దుకాణాల యజమానులతో అవగాహన సమావేశం

### -హెూటల్, రెస్టారెంట్ల వ్యాపారస్తులు ప్రభుత్వ నియమాలు ఖచ్చితంగా పాటించాలి - ఫుడ్ ఇన్ స్పెక్టర్ ప్రత్యూష

**నిర్మల్ నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్**

హెూటల్, రెస్టారెంట్ల వ్యాపారస్తులు ప్రభుత్వ నియమాలు కచ్చితంగా పాటించాలని ఫుడ్ ఇన్ స్పెక్టర్ ప్రత్యూష అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక మయూరి హెూటల్‌లో హెూటల్, రెస్టారెంట్, కిరాణా, మిఠాయిల దుకాణల యజమానులతో ఆమె అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఆహార పదార్థాల, తినుబండారాల, తయారీదారులు ప్రజలకు పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వస్తువులు వాడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలను, కల్తీ





ఆహార పదార్థాలను విక్రయించకూడదని తెలిపారు. ఆహార పదార్థాల తయారీలో కృత్రిమ ఫుడ్ కలర్ వాడకూడదన్నారు. యజమానులందరూ ఆహార పదార్థ విక్రయ లైసెన్సులు కలిగి ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, హెూటల్, రెస్టారెంట్, కిరాణా, మిఠాయిల దుకాణల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మి షరీఫ్ విందులో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో గ్యార్మి షరీఫ్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ నేత ఆంజద్ గురువారం సాయంత్రం ఇచ్చిన విందులో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు పాల్గొన్నారు. ఈ విందులో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేవీ ప్రతాప్, మునిమంద రమేష్, నాతరి స్వామి, పొట్ల సురేష్ ,ఎండి ఓజియార్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, నవంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంభాల బస్తీ రైల్వే కాలనీలో గురువారం సాయంత్రం దుర్గాదేవి ఆలయంలో



ఏర్పాటు చేసిన ధ్వజ స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మద్దూర్ యూనియన్ చైర్మన్ నాగరాజు,సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెక్రటరీ శివ, సెక్రటరీ తిర్పల్ నాయక్ లు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో మాజీ ప్రెసిడెంట్ కంకటి, శ్రీనివాస్ మహిళా క కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ రొడ్డ శారద, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేవీ ప్రతాప్ ,కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్ , నాతరి స్వామి, దావ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**బోథ్, నవంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బోథ్ మండలంలోని ఘనపూర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్. ఎన్నికల్లో ప్రభావితం చేసే పెద్ద ఎత్తున డబ్బు, మద్యం, ఇతర బహుమతి వస్తువులను రవాణా కాకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. చెక్ పోస్ట్ నందు ఫారెస్ట్ రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ అధికారులు విధులను నిర్వర్తిస్తూ ఉంటారని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

## కుల ఘనన సర్వేలో ఆదివాసీ తొమ్మిది ఉపకులం, మాతృ భాష వ్రాయించాలి

### - మండల తుడుండెబ్బ నాయకులు

**బజార్ హత్నూర్,నవంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో గురువారం ఆదివాసీ తొమ్మిది తెగల నాయకులు ఏకమై సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న కుల ఘనన సర్వే కొరకు అధికారులు మన ఇంటికి వచ్చినపుడు ఆదివాసీ తొమ్మిది తెగల వారు వారి ఉపకులం , మాతృ భాషను కూడా తప్పకుండా వ్రాయించాలి అని అన్నారు. మన మతం, మన సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కావున చదువుకున్న ప్రతి ఒక్కరు తమ తమ ఊరులలో దగ్గరుండి వ్రాయించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తుడుందెబ్బ కమిటీ నాయకులు జల్కే పాండురంగ, యు. సుదర్శన్,ఎన్,రమేష్,కె. దేవదాస్ ,కె. గంగాధర్, గంగాధర్‌లు, ఆదివాసీ నాయకులు,కుల పెద్దలు అందరు పాల్గొన్నారు.